తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

# జనంసాక్షి

www.janamsakshi.org

ఖమ్మం - నల్లగొండ

భద్రాద్రి కొత్తగూడెం సూర్యాపేట యాద్రాద్రి భువనగిరి

బుధవారం 15 అక్టోబర్ 2025

పేజీలు : 8






## అధిక వడ్డీ ఆశచూపి అమాయకులకు టోకరా

**ఇద్దరి యువకుల అరెస్టు..**

**రిమాండ్ నిందితుడి నుండి విలువైన భూములు, ఖరీదైన కారు, ఆస్తి పత్రాలు, ప్రామిసరీ నోట్స్, ఐఫోన్ స్వాధీనం**

**అధిక వడ్డీల బాధితులు నేరుగా సిఐ కార్యాలయంలో ఫిర్యాదులు చేయొచ్చు**

**దేవరకొండ ఏఎస్పి మౌనిక**

**కొండమల్లేపల్లి, అక్టోబర్ 14 (జనంసాక్షి) :** అధిక వడ్డీలు ఇస్తానని ఆశ చూపి అమాయక ప్రజల నుండి కోట్లాది రూపాయలు వసూలు చేసిన ఇద్దరు యువకులను మంగళవారం అరెస్టు చేసి రిమాండ్ కు తరలించారు. కొండమల్లేపల్లి పోలీస్ స్టేషన్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో దేవరకొండ ఏఎస్పీ మౌనిక, ఎస్ఐ అజ్మీరా రమేష్ తో కలిసి తెలిపిన వివరాల ప్రకారం అధిక వడ్డీల ఘటనలో బాలాజీ నాయక్ అరెస్ట్ చేసి విచారణ నేపద్యంలో మరో ఇద్దరు ఎజెంట్లు ఇస్లావత్ అభిషేక్ నాయక్, మహేష్ లను బాధితుల ఫిర్యాదు మేరకు అరెస్ట్ చేశామన్నారు. బాలాజీ నాయక్, మధు అనే వ్యక్తులు నూటికి రూ.10 నుండి 15 రూపాయల వడ్డీ చెల్లిస్తామని పలువురి నుంచి కోట్ల రూపాయలు తీసుకున్న విషయం తెలిసిందే. నిందితుల్లో ఒకరైన మధుకు మధ్యవర్తిగా వ్యవహరించిన బిఆర్ఎస్ యువనేత ఇస్లావత్ అభిషేక్ నాయక్ అతని డ్రైవర్ మహేష్ ను మంగళవారం తెల్లవారుజామున స్థానిక దేవరకొండ రోడ్డులో గల తహసీల్దార్ కార్యాలయం ఎదుట అదుపులోకి తీసుకున్నట్లు ఏఎస్పీ మౌనిక తెలిపారు. ఈ క్రమంలో అభిషేక్ నాయక్ ను విచారించగా గత నవంబర్ నెలలో మధు అనే వ్యక్తితో తనకు పరిచయం ఏర్పడిందని అతని సూచన మేరకు పలువురి నుంచి నగదు సేకరించి మధుకు ఇచ్చినట్లు తెలిపారు. ఈ క్రమంలో నాంపల్లి మండలంలో అభిషేక్ నాయక్ పేరిట ఉన్న 23 ఎకరాల వ్యవసాయ భూమికి సంబంధించిన రిజిస్ట్రేషన్ పత్రాలు, ఒక పార్చునర్ కారు, ఒక చరవాణి, విలువైన ప్రామిసరీ నోట్స్ స్వాధీనం చేసుకున్నట్లు ఏఎస్పీ తెలిపారు. మిగతా 2లో



## ఘనంగా పూస బాలకిషన్ జన్మదిన వేడుకలు

**రామన్నపేట,అక్టోబర్ 14 (జనంసాక్షి):** మండలంలోని ఇంద్రపాలనగరం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు పూస బాలకిషన్ జన్మదినం సందర్భంగా ఏర్పాటు చేసిన వేడుకకు నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం హాజరై కేకు కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సిరిగిరెడ్డి మల్లారెడ్డి,సింగిల్ విండో చైర్మన్ నంద్యాల బిక్షం రెడ్డి, మదర్ డైరీ మాజీ చైర్మన్ గంగుల కృష్ణారెడ్డి, మేడి రవిచంద్ర, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు గంగుల వెంకట్ రాజిరెడ్డి, పున్న రమేష్, పూస బాల నరసింహ, మదూరి జ్యోతి, గాదె శోభారాణి, గుత్తా నర్సిరెడ్డి, గోదాసు పృథ్వీరాజ్ , ఎండి జమీరుద్దీన్, రామిని రమేష్, జెల్ల వెంకటేష్ మండల ముఖ్య నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## పోలీసుల ఆధ్వర్యంలో నాఖా బంధి

**తుంగతుర్తి అక్టోబర్ 14 (జనం సాక్షి)** పోలీసుల ఆధ్వర్యంలో తుంగతుర్తి పోలీస్ సర్కిల్ పరిధిలోని పసునూరి శివారులో మంగళవారం వాహనాలను క్షుణ్ణంగా తనిఖీ చేశారు. ఈ మేరకు ఎస్ఐ క్రాంతి కుమార్ ఆధ్వర్యంలో సాయంత్రం ఐదు గంటల నుండి 7 గంటల వరకు ప్రతి వాహనాన్ని తనిఖీ చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు మిగతా 2లో



## బాలి 'కల'.. కావాలి సాకారం..

○బాలికలు స్వశక్తితో ఎదగాలి.. ○ బాలికలు వంటింటికే పరిమితం కాకుండా అన్ని రంగాల్లో రాణించాలి

○ మండలం న్యాయ సేవా అధికారి సంస్థ చైర్మన్, సీనియర్ సివిల్ జడ్జ్ కే అనిత





**దేవరకొండ, అక్టోబర్ 14(జనంసాక్షి)** బాలికలు,మహిళలు,ఆత్మవిశ్వాసంతో, ఏకాగ్రతతో,పట్టుదలతో చదివితే భవిష్యత్తు బంగారు మయం అవుతుందని, భయం వీడితే విజయం సొంతం అవుతుందని దేవరకొండ సీనియర్ సివిల్ జడ్జి, మండల న్యాయ సేవా అధికారి సంస్థ చైర్మన్ కే అనిత తెలిపారు. మంగళవారం మండల పరిధిలోని ముదిగొండ కమలాపుర్ ప్రభుత్వ గిరిజన బాలికల ఆశ్రమ బాలికల పాఠశాలలో అంతర్జాతీయ బాలికల దినోత్సవ వేడుకలు, వాటి ఆవశ్యకతపై విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు విద్యార్థులతో మాట్లాడుతూ నేటి సమాజంలో మహిళలు అన్ని రంగాల్లో పురుషులతో సమానంగా రాణిస్తున్నారని, తల్లిదండ్రులు ఆడ పిల్లలకు ఉన్నత చదువులు చదివిస్తే చాలు సమాజాన్ని గెలుస్తారని అవసరమైతే పదిమందికి ఉపాధి చూపిస్తారని అన్నారు. నేటి యుగంలో మహిళలు ఎలాంటి నిర్ణయమైనా స్వతంత్రంగా తీసుకునే స్థాయికి ఎదగాల్సిన అవసరం ఎంతైనా ఉందన,గ్రామీణ ప్రాంతాలలో బాలికలు అక్షరాస్యులుగా మారినప్పుడే అవకాశాలు అందిపుచ్చుకోగలరని అన్నారు.ప్రస్తుతం బాలికలు అన్ని రంగాలలో రాణిస్తున్నారని, అమ్మాయిలు చిన్ననాటి నుంచి ఉన్నత లక్ష్యం ఏర్పాటు చేసుకుని, వాటిని సాధించుకోవడానికి ముందడుగు వేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఉమామహేశ్వర్, న్యావదులు మహమ్మద్ షాకత్ అలీ, మాడెం రాములు యాదవ్, ఎర్ర కృష్ణ జాంభవ్,శ్రీకాంత్, అశోక్, ఎస్ ఐ మౌనిక, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## 108లో ప్రసవం.. తల్లి బిడ్డ క్షేమం

○మార్గమధ్యలో మగ బిడ్డకు జన్మనిచ్చిన తల్లి

○108 వైద్య సిబ్బందికి అభినందనలు



**అన్నపురెడ్డిపల్లి అక్టోబర్ 14 (జనంసాక్షి)** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ములకలపల్లి మండలం చింతపేట గ్రామానికి చెందిన రవ్వా మౌనిక పురిటి నొప్పులు రావడంతో ఆశా కార్యకర్త 108 అంబులెన్స్ కు సమాచారం అందించారు సమాచారం అందుకున్న 108 సిబ్బంది ఈ ఏం టి కళాధర్,పైలెట్ రాజా బాధితురాలు వద్దకు చేరుకొని అంబులెన్స్ లోనికి ఎక్కించి వైద్య పరీక్షలు నిర్వహించి హాస్పిటల్ కి తరలిస్తుండగా మార్గమధ్యంలో పురిటినొప్పులు ఎక్కువ అవడంతో అంబులెన్స్ పక్కన నిలిపి అంబులెన్స్ లోనే కాన్పు చేయడం జరిగింది రవ్వా మౌనిక పండంటి మగ బిడ్డకు జన్మనివ్వడం జరిగింది తల్లి బిడ్డ ఇద్దరు క్షేమంగా ఉన్నారని 108 సిబ్బంది ఈఎంటి కళాధర్ పైలెట్ రాజా తెలియజేశారు తల్లి బిడ్డని మంగపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించడం జరిగింది 108 సిబ్బందిని మౌనిక కుటుంబం సభ్యులు అభినందించారు.

# పశువులలో గాలికుంటు నివారణకు టీకాలు ,పశువైద్య శిభిరాలు

- మాద్గులపల్లి ప్రత్యేక పశువైద్య శిభిరం లో 70 పశువులకు గర్భకోశ చికిత్సలు
- జిల్లా పశు వైద్య,పశుసంవర్ధక శాఖ ఎడి, డా. వెంకట్ రెడ్డి





**మాద్గులపల్లి అక్టోబర్ 14 (జనంసాక్షి)** పశువులలో గాలికుంటు నివారణకు టీకాలు వేయడంతోపాటు ప్రత్యేక ,పశువైద్యశిభిరాలు నిర్వహిస్తున్నట్లుజిల్లా పశు వైద్య,పశు సంవర్ధక శాఖ ఎడి, డా. వెంకట్ రెడ్డిఅన్నారు. మంగళవారం మాద్గులపల్లిమండలపశువైద్య అధికారి డా. వినయ్ కుమార్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని హర్ష వైద్యశాలలో నిర్వహించిన ప్రత్యేక పశువైద్య శిభిరంలో ఆయన పాల్గొని రైతులకు పలు సూచనలు చేశారు.గాలి కుంటు నివారణ టీకాలు %ం% పశు వైద్య శిభిరాలు మాద్గులపల్లి మండల పరిధిలోని గ్రామాలలో నవంబర్ 15 వరకు ప్రత్యేక పశు వైద్య శిభిరాలుకొనసాగుత యన్నారు. పాడి రైతులు,పశు పోషకులు ఈ అవకా శాన్నిసద్వి నియోగం చేసుకోవాలని ఆయన కోరారు. మండల కేంద్రంలో నిర్వహించిన ప్రత్యేక పశువైద్య శిభిరంలో 70పశువులకు గర్భకోశ చికిత్సలు నిర్వహించి, గాలి కుంటుని వారణటీకాలు వేయడం జరిగిందన్నారు. దూడలకు , పశువులకు నట్టల నివారణ ముందులు వేయడం జరిగిందని పశు పోశకులు, పాడి రైతులు అధిక సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పశువైద్య శిభిరాన్ని విజయ వంతం చేయడం పట్లమండలపశు వైద్యాధికారి డా. రుద్రాక్షి వినయ్ కుమార్, కృతజ్ఞతలు తెలిపారు. పశు వైద్యులు డా. విక్రమ్, డా. సాయిరాం, సిబ్బంది శ్రీలత, జయమ్మ, శోభన్ రెడ్డి, రవి, శ్రీనివాస్, రాకేష్, వినోద్ , నవీన్ లతో పాటు ఫార్మా మెడిసిన్స్ డిస్ట్రిబ్యూటర్స్ అలెంబిక్ క్రాంతి, రైతులు భచ్చి రెడ్డి, ముక్తా రెడ్డి, మల్లేపల్లి వెంకన్న , శంకరయ్య, వెంకట్ రెడ్డి , పాల రమేష్, శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.




నిందితులను 24 గంటల లోపల కోర్టుకు హాజరుపర్చాలనే నిబంధన ప్రకారం కోర్టుకు రిమాండ్ చేస్తున్నట్లు అనంతరం కోర్టు ఆదేశాలతో పూర్తి విచారణ చేయనున్నట్లు ఆమె తెలిపారు. బాధితుల సౌకర్యార్థం కొండమల్లేపల్లి, గుడిపల్లి పోలీస్ స్టేషన్ లో ప్రత్యేక ఫిర్యాదుల సెల్ ఏర్పాటు చేశామని ఇప్పటి వరకు 220 మంది బాధితులు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. నిందితులను పట్టుకోవడంలో చాకచక్యంగా వ్యవహరించిన సీఐ నవీన్ కుమార్, ఎస్ఐ అజ్మీర రమేష్ పోలీసు సిబ్బంది హేము నాయక్, భాస్కర్, వెంకటకృష్ణ, నవీన్ రెడ్డి, సంతోష్ రెడ్డి ఇతర పోలీస్ సిబ్బందిని ఏఎస్పీ అభినందించారు.

## పోలీసుల ఆధ్వర్యంలో నాఖా బంధి

నాఖాబంది కార్యక్రమం నిర్వహించామని తెలిపారు. ఎవరైనా అక్రమంగా పేలుడు సామాగ్రి, గంజాయి, పిడిఎస్ బియ్యం, పశువుల అక్రమ రవాణా, అక్రమంగా యూరియా తరలింపు, చేస్తున్నారా అనే విషయాలపై ప్రతి వాహనాన్ని తనిఖీ చేసినట్లు తెలిపారు. ఎవరైనా అనుమానితులు సంచరిస్తున్న ఎడల అట్టి సమాచారాన్ని పోలీసులకు తెలపాలని కోరారు. ప్రజలకు మేలైన సేవలను అందించడం లక్ష్యంగా తమ పోలీస్ శాఖ పనిచేస్తుందని తెలిపారు. ముఖ్యంగా ఎఫెక్టివ్ మరియు విజువల్ పోలీసింగ్, అక్రమ రవాణాపై నిఘా పెట్టినట్లు తెలిపారు.

## జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో

# పోషణ మాసం

**పౌష్టికాహారం వ్యక్తిగత పరిశుభ్రతపై బాలికలకు అవగాహన**

**మహిళలకు సామూహిక శ్రీమంతాలు , చిన్నారులకు అన్నప్రసాన**

**దామరచర్ల సిడిపిఓ చంద్రకళ**



**వేములపల్లి అక్టోబర్ 14 (జనంసాక్షి):** ఐసిడిఎస్ దామరచర్ల ప్రాజెక్టు పరిధిలోని వేములపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం పోషణ మాసం కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ దామరచర్ల ప్రాజెక్టు సిడిపిఓ చంద్రకళ ముఖ్యఅతిథిగా హాజరై బాల బాలికలకు పోషకా హారము మిల్లెట్స్ చిరుధాన్యాలు, పప్పులు,పాలు, పండ్లు,మునగాకు,గోంగూర,బచ్చలకూర,తోటకూర, క్యారెట్లు బీట్రూట్లు, పల్లీలు, బెల్లం, నువ్వులు, ఖర్జూర, గుడ్లు, మాంసాహారం ,చేపలు రోజువారి ఆహారంలో ఉండేటట్లు తీసుకోవాలని సూచిం చారు. ఈ సందర్భంగా పోషకాల స్టాల్ ఏర్పాటు చేసి పౌష్టికాహారం వలన కలిగే ప్రయోజనాలను బాలబాలిక్యులకువివరించడంజరిగింది.పరిసరాల పరిశు భ్రత ,వ్యక్తిగత పరిశుభ్రత, విద్య వల్ల కలిగే లాభాలు, బాల్య వివాహాలు , డ్రగ్స్ వినియోగంవల్ల కలిగే నష్టాలు, చక్కెర, నూనెలు, ఉప్పు ఎక్కువ తీసుకోవడం తో కలిగే అనారోగ్య సమస్యలను విద్యార్థులకు తెలియ జేశ మహిళలకుసామూహిక శ్రీమంతాలు అన్నప్రాసన కార్యక్రమ నిర్వహించడం జరిగింది . అనంతరం విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించడం జరిగింది .ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి లక్ష్మణ్ నాయక్ , జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు రమేష్ ,హెల్త్ సి హెచ్ ఓ ప్రవీణ్ ,ఐసిడిఎస్ సూపర్వైజర్లు పరిమి రజని, జె నాగమణి, హెల్త్ సూపర్వైజర్ శాంతా , ఏఎన్ఎం లు శైలజ, కవిత మండల పరిధిలోని అంగన్వాడీ టీచర్లు , ఆశ వర్కర్లు విఘ్నేశ్వరి , బాల, బాలికలు తదితరులు పాల్గొన్నారు.






# ఉపాధి హామీ కూలీలు కేవైసీని సద్వినియోగం చేసుకోవాలి

**పెన్ పహాడ్ అక్టోబర్ 14 (జనంసాక్షి) :** మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకంలో భాగంగా నిర్వహిస్తున్న ఉపాధి హామీ కూలీల కేవైసీని కూలీలు సద్వినియోగం చేసుకోవాలని పంచాయతీ కార్యదర్శి చెరుకుపల్లి జానయ్య, టెక్నికల్ అసిస్టెంట్ వెంకటేశ్వర్లు, ఫీల్డ్ అసిస్టెంట్ గార్లపాటి నిర్మల కోరారు. సోమవారం మండల పరిధిలోని లింగాల గ్రామంలో స్థానిక గ్రామపంచాయతీ కార్యాలయంలో ఉపాధి హామీ కూలీలకు కేవైసీ నమోదు చేసి మాట్లాడారు ఉపాధి హామీ పథకంలో పనులకు వెళ్లాలంటే కేవైసీ తప్పనిసరి అని ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈ కేవైసీని ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్లు నిర్వహిస్తున్నారని ప్రతి ఒక్కరు కేవైసీని చేయించుకోవాలని కేవైసీ చేయించుకున్న వారికి మాత్రమే రానున్న వేసవిలో ఉపాధి హామీ పనులను అందించడం జరుగుతుందని తెలిపారు. గ్రామంలో ఇప్పటికీ 80శాతం మంది కూలీల కేవైసీని నమోదు చేయడం జరిగిందని మిగిలిన కూలీలు కూడా వీలైనంత త్వరగా కేవైసీ నమోదు చేసు కోవాలని సూచించారు ఈ కార్యక్రమంలో గ్రామ గ్రామపంచాయతీ కారోబర్ రణపంగ వెంకటయ్య, సిబ్బంది శ్రీనివాస్, నారాయణ, సైదులు, నాగరాజు ఉపాధి కూలీలు చలిగంటి స్వప్న,పల్లెటి రామలక్ష్మి, మిర్యాల దర్గయ్య,మామిడి రాంబాబు, చలిగంటి నాగలక్ష్మి,మజ్జిగపు నర్సిరెడ్డి, ప్రియాంక,గుండు కనకమ్మ, తదితరులు పాల్గొన్నారు...

## దాతల సహకారాన్ని విద్యార్థిని విద్యార్థులు సద్వియోగం చేసుకోవాలి

**దాత సహకారంతో విద్యార్థులకు టై, బెల్టు, ఐడి కార్డులు పంపిణీ**



**పెన్ పహాడ్ అక్టోబర్ 14 (జనం సాక్షి) :** విద్యార్థులు దాతలు అందించే సహాయ సహకారాలను సద్వినియోగం చేసుకోవాలని ప్రధానోపాధ్యాయులు బుడిగం కోటేశ్వరరావు అన్నారు. సోమవారం మండల పరిధిలోని లింగాల గ్రామంలోని ఎంపీపీఎస్ ప్రభుత్వ పాఠశాలలో ఒకటవ తరగతి నుండి 5వ తరగతి వరకు విద్యను అభ్యసిస్తున్న సుమారు 50 మంది విద్యార్థులకు ఐదువేల రూపాయల విలువ కలిగిన టై, బెల్టు, కార్డులను బి ఆర్ ఎస్ యువ నాయకులు, స్థానిక కనకదుర్గ దేవాలయ కమిటీ చైర్మన్ కేసిరెడ్డి కోటిరెడ్డి దాతగా అందించగా విద్యార్థులకు పంపిణీ చేసి మాట్లాడారు. దాతలు విద్యార్థులకు సహాయాన్ని అందించడం అభినందనీయం అని అన్నారు. దాత కోటిరెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు విద్య పట్ల ఆసక్తి కలిగి ఉన్నతంగా చదివి భవిష్యత్తులో ఉన్నత శిఖరాలకు ఎదగాలని కోరారు. విద్యార్థులకు టై, బెల్టు, ఐడి కార్డులను అందించడం సంతోషకరంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీనివాస్ రెడ్డి, గోవింద్, సతీష్, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు...

# గ్రామీణ తపాల ఉద్యోగుల ధర్నాను విజయవంతం చేయాలి

**ఏఐజిడిఎస్‌యు డివిజన్ కార్యదర్శి నాగరాజు**

**పెన్ పహాడ్ అక్టోబర్ 14 (జనం సాక్షి) :** ఆల్ ఇండియా గ్రామీణ డాక్ సేవక్ యూనియన్ జనరల్ సెక్రెటరీ ఎస్ఎస్ మహదేవయ్యను విధుల నుండి తొలగించడం పట్ల కేంద్ర సంఘం నాయకుల పిలుపుమేరకు మూడంచెల నిరసనల్లో భాగంగా నేడు సూర్యాపేట పోస్టల్ డివిజన్ కార్యాలయం వద్ద చేపట్టిన ధర్నా కార్యక్రమాన్ని గ్రామీణ తపాల ఉద్యోగులు విజయవంతం చేయాలని ఏ ఐ జి డి ఎస్ యు డివిజన్ అధ్యక్ష,కార్యదర్శులు సి ఎచ్ పుల్లారావు,జి నాగరాజు కోరారు. సోమవారం మండల కేంద్రంలో వారు విలేకరులతో మాట్లాడారు గ్రామీణ తపాల ఉద్యోగుల సమస్యల పట్ల నిరంతరం అందుబాటులో ఉండి ఉద్యమించే కేంద్ర సంఘం జనరల్ సెక్రెటరీ ఎస్ఎస్ మహదేవయ్య కమలేష్ చంద్ర కమిటీ సానుకూల సిఫారసులను గ్రామీణ తపాల ఉద్యోగులకు అమలు చేయాలని 2023 డిసెంబర్ 12 నుండి 15 వరకు చేపట్టిన నిరవధిక సమ్మెలో భాగంగా ఆనాడు సమ్మెను విరమింప చేయడానికి రెండు వేల మంది గ్రామీణ తపాల ఉద్యోగులను టెర్మినేట్ చేసిన ఉన్నతాధికారులు వారిని విధుల్లో చేర్చుకోవాలని పోరాటం చేసి అందర్నీ విధుల్లో చేరేటందుకు కృషి చేసిన యూనియన్ నాయకుడైన మహదేవయ్య ను విధులు నుండి తొలగించడం కక్ష సాధింపు చర్యని అన్నారు ఈ విషయంపై ఈనెల 22న సర్కిల్ కార్యాలయం ధర్నా కార్యక్రమం ఉంటుందని గ్రామీణ తపాలా ఉద్యోగులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు...

# సీసీఐ కేంద్రాలను ప్రారంభించి రైతులను ఆదుకోవాలి : సిపిఎం

❑ వ్యవసాయ ప్రణాళికే లేదు రైతును రాజు ఎలా చేస్తారు ❑ బీసీ రిజర్వేషన్లకు కేంద్రంలో బిజెపి అడ్డుపడుతుంది

**పెనుబల్లి, అక్టోబర్ 14 (జనంసాక్షి) :** కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా(సి సి ఐ) కేంద్రాలను ప్రారంభించి రైతులను ఆదుకోవాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు సెలవా లెటర్ రావు ప్రభుత్వాలను డిమాండ్ చేశారు, మంగళవారం స్థానిక చలమాల సూర్యనారాయణ భవనంలో రైతు సంఘం మండల అధ్యక్షుడు చిట్టి మొదల కృష్ణ అధ్యక్షతన జరిగిన సమావేశంలో విఠల్ రావు మాట్లాడుతూ, వర్షాలకు దెబ్బతిన్న పత్తి వరి పంటలకు నష్టపరిహారం చెల్లించాలని, రాష్ట్రంలో సమగ్ర వ్యవసాయ ప్రణాళిక లేకపోవడంతో రైతులు తీవ్ర నష్టానికి గురవుతున్నారనిఅన్నారు, అధిక వర్షాలు వరదలకు దెబ్బతింటున్న పంటలకు పరిహారం, పంట బీమా పథకం కూడా అమలు కావటం లేదనిఅన్నారు, రైతులకు ప్రణాళిక లేకుండా రైతుని ఎలా రాజుగా చేస్తారని ఆయన ప్రశ్నించారు,కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (సీసీఐ) కేంద్రాలను ప్రారంభించి రైతులను ఆదుకోవాలనిడిమాండ్ చేశారు, మోడీ ప్రభుత్వం విదేశీ పత్తిపై దిగుమతి సుంకాలను ఎత్తివేయడంతో, విదేశీ పత్తి మోజులోపడి స్వదేశీ పత్తిని కొనుగోలు చేయటం లేదని, తక్షణమే పాలకులు పత్తి కొనుగోలు కేంద్రాలను సిసిఐని ప్రారంభించాలని ఆయన అన్నారు, బీసీలకు 42% రిజర్వేషన్లను కేంద్ర బిజెపి ప్రభుత్వం అడ్డుకుంటుందని. రాష్ట్ర ప్రభుత్వం కులగణలు చేసి అసెంబ్లీలో బిల్లు ఆమోదించి కేంద్రానికి పంపిందని, రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే కేంద్రం పైన ఒత్తిడి తీసుకొచ్చి జీవో నెంబర్ 9 ని అమలు చేసే పద్ధతుల్లో బీసీ రిజర్వేషన్ 42 శాతాన్ని అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు,ఈ సమావేశంలో సిపిఎం మండల నాయకులు తడికమళ్ళ చిరంజీవి, గుడిమెట్ల బాబు, తడికమళ్ళ చిన్న వెంకన్న, కండే సత్యం, ప్రసాద్, రవీంద్ర, నాగేశ్వరావు, గోపులు తదితరులు పాల్గొన్నారు.






## సీతారాం ప్రాజెక్ట్ కాలువ సర్వేకు అభ్యంతరం వ్యక్తం చేసిన రైతులు

సర్వే పనులను ఆపిన రైతులు

రైతులకు తెలియకుండా ఎలా సర్వే చేస్తారు అంటున్న రైతులు

**పెనుబల్లి, అక్టోబర్ 14(జనంసాక్షి)**

పెనుబల్లి మండలం పెనుబల్లి రాథోని చెరువు ఆయకట్టు రైతులకు సీతారామ ప్రాజెక్ట్ కాలువ ద్వారా సాగునీటిని అందించేందుకు కాలువ సర్వే పనులను మొదలుపెట్టిన ప్రాజెక్ట్ అధికారులను మంగళవారం ఆయకట్టు రైతులు తమ అభ్యంతరాలు వ్యక్తం చేసి సర్వే పనులను నిలిపివేశారు, కాలువ నిర్మించేందుకు భూములు ఇవ్వవలసిన రైతులకు తెలియకుండా జండాలు పాతి సర్వే చేయడం వల్ల రైతులు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు, రాథోని ఆయకట్టు రైతులకు తెలియచేయకుండా సమాచారం ఇవ్వకుండా కాలువ సర్వేపనుల కోసం వరిపంట పొలాలలో జెండాలు పాతడంతో రైతులు అయోమయం వ్యక్తం చేస్తున్నారు, అసలు ఈ సర్వే ఏమిటో ఎందుకు సర్వే చేస్తున్నారు తమ పొలాల్లో ఎందుకు జండాలు పారుతున్నారు అనే విషయాలు తెలియక రైతులు సీతారామ ప్రాజెక్టు అధికారులు కాలువ కోసం చేస్తున్న సర్వేను అభ్యంతరాలు వ్యక్తం చేసి నిలుపుదల చేశారు, సంబంధిత అధికారులు ఆయకట్టు రైతులతో సమావేశం నిర్వహించి పూర్తి వివరాలు రైతులకు వివరించి రైతుల అభిప్రాయాలను సేకరించి కాలువ పనులను ప్రారంభించాలని చెరువు ఆయకట్టు రైతులు కోరుకుంటున్నారు, సీతారామ ప్రాజెక్టు కాలువ ద్వారా పెనుబల్లి రాతోని చెరువుకు నీరు నింపే విధంగా కాలువ నిర్మాణం చేపట్టాలని రైతులు కోరుకుంటున్నారు,

# ప్రభుత్వ భూమి ఆక్రమించడం చట్ట రిత్యా నేరం

**ఖమ్మం రూరల్,అక్టోబర్ 14 (జనంసాక్షి)** ప్రభుత్వ భూమి ఎవరైనా ఆక్రమిస్తే అది చట్టరీత్యా నేరమని ఆర్ ఐ ప్రసాద్ అన్నారు. మంగళవారం ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని బారుగూడెం గ్రామంలో ప్రభుత్వ భూమి సర్వేనెంబర్ 26లో కొందరు వ్యక్తులు పెన్సింగ్ వేసి భూమిని ఆక్రమించాలని ప్రయత్నించగా విశ్వసనీయ సమాచారం తెలుసుకున్న రెవెన్యూ అధికారులు మంగళవారం సర్వే చేసి భూమిని స్వాధీనం చేసుకున్నారు. ప్రభుత్వ భూమిని ఎవరైనా సరే ఆక్రమించాలని ప్రయత్నిస్తే ఎంతటి వారినైనా క్షమించేది లేదని, ఆక్రమణలు తొలగించడమే కాకుండా క్రిమినల్ కేసులు పెట్టడం జరుగుతుంన్నారు. ఈ భూమికి సంబంధించి గతంలోనే ఎస్సెన్మెంట్ దారుల నుండి వ్యవసాయ కార్యక్రమాలు చేయనందున ప్రభుత్వం వారు తీసుకొనడం జరిగిందని, సర్వేనెంబర్ 26 లో ఎవరూ కూడా పెన్సింగ్లు గానీ ఇతర ఆక్రమణలు గాని చేయవద్దని ప్రభుత్వం తరఫున హెచ్చరిక జారీ చేశారు. ఈ కార్యక్రమంలో సర్వేయర్ సతీష్ రెడ్డి, జిపిఓలు సైదులు, కోటేశ్వరావు ఇతర సిబ్బంది ఉన్నారు.



## సింగరేణి సేవాసమితి ఆధ్వర్యంలో ఉచిత వృత్తి శిక్షణ కోర్సుల దరఖాస్తుల ఆహ్వానం

ఇల్లందు ఏరియా జిఎం వి కృష్ణయ్య



**టేకులపల్లి, అక్టోబర్ 14(జనంసాక్షి):** సింగరేణి సేవాసమితి 2025-26 సంవత్సరంలో ఇల్లందు ఏరియా వారి అద్వర్యంలో ఉచిత వృత్తి శిక్షణ కోర్సుల దరఖాస్తులు చేసుకొని సద్వినియోగం చేసుకోవాలని ఇల్లందు ఏరియా జనరల్ మేనేజర్ వీసం కృష్ణయ్య తెలిపారు. దరఖాస్తులు చేసుకోవలసిన వారు కోయగూడెం ఓ.సి ప్రభావిత ప్రాంతాలు దారపాడు, పెట్రంచేలుక, కొత్తూర్, కిష్టారం, లచ్చగూడెం, బోడు కొత్తగూడెం గ్రామ ప్రజలకు అవకాశం కల్పిస్తున్నట్లు తెలిపారు. ఉచిత వృత్తి శిక్షణ టైలరింగ్, మగ్గం, బ్యూటీషియన్ కోర్సులు టేకులపల్లి లోని సింగరేణి కాలనీ సి.ఇ.ఆర్.క్లబ్ నందు ఉచిత వృత్తి శిక్షణ తరగతుల ను అక్టోబర్ నెలలో ప్రారంబించడం జరుగుతుందని ఆయన తెలిపారు. కోయగూడెం ఓసి ప్రభావిత ప్రాంత గ్రామాలకు చెందిన ఆసక్తి గల నిరుద్యోగ్య మహిళలు తేది.16.10.2025 లోపు జి.యం. కార్యాలయంలోని సేవా సమితి నందు దరఖాస్తులు చేసుకోవాలని తెలిపారు. నిరుద్యోగ యువతీ యువకులకు సింగరేణి సేవాసమితి చేపడుతున్న ఉపాది అవకాశాలను అందరు సద్వినియోగం చేసుకోని తమ తమ వృత్తులలో నైపుణ్యత అందుపరుచుకొని స్వయం ఉపాది పొందాలని అన్నారు.

## పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు

**కారేపల్లి, అక్టోబర్14(జనంసాక్షి) :** పశువులకు గాలికుంటు వ్యాధి రాకుండా ఉచితంగా టీకాల వేసే కార్యక్రమాన్ని ఈనెల 15వ తేది నుండి ప్రారంభిస్తున్నట్లు పశువైద్యాధికారి డాక్టర్ ఎం.ఉపేందర్ తెలిపారు. మంగళవారం పశువైద్యాశాలలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 4 నెలలు దాటిన ప్రతి పాడి పశువుకు తప్పనిసరిగా టీకాలు వేయించాలన్నారు. పశువులకు తీవ్రమైన జ్వరం, నీరసం రావడం, నోటి నుండి తీగలవలె చొంగ రావటం, నోరు, కాలు గిట్టల మధ్య పుండ్లు, కొద్దిపాటి ఎండకు కూడా రొప్పడం, చూడి పశువులు ఈడుసుకపోవటం వంటి వ్యాధి లక్షణాలు ఉంటాయన్నారు. ఈ వ్యాధి వల్ల పాల ఉత్పత్తి గణనీయంగా తగ్గుతుందని, పని సామర్థ్యం గణనీయంగా తగ్గి రైతుకు ఆర్థిక నష్టంకల్గిస్తాయన్నారు. నాల్గు టీమ్‌లుగా ఈనెల 15వ తేదిన ప్రారంభించి వచ్చే నెల 11వ తేదివరకు టీకాలు వేయటం జరుగుతుందన్నారు. వివరాలకు సంబందిత పుశువైద్య సిబ్బందిని సంప్రదించాలన్నారు.

# పార్టీ క్రమశిక్షణే ప్రమాణం

❑ ఖమ్మం జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుని ఎంపికపై అభిప్రాయ సేకరణ.
❑ పాలేరు నియోజకవర్గ నాయకుల అభిప్రాయాలు సేకరించిన ఏఐసీసీ, పీసీసీ అబ్జర్వర్లు

**ఖమ్మం రూరల్, అక్టోబర్ 14 (జనంసాక్షి)** ఖమ్మం జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుని (డీసీసీ) ఎంపిక ప్రక్రియ వేగం పుంజుకుంది. ఏఐసీసీ ఆదేశాల మేరకు, పీసీసీ సూచనల ప్రకారం మంగళవారం అభిప్రాయ సేకరణ సమావేశాలు నిర్వహించారు. పార్టీ బలోపేతానికి కృషి చేస్తూ... జిల్లాలో అందరికీ ఆమోద యోగ్యమైన నాయకత్వాన్ని ఏర్పాటు చేయాలనే ఉద్దేశంతో ఈ సమావేశాలు చురుగ్గా సాగాయి.ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని రెడ్డిపల్లిలో ఉన్న అమ్మ ఫంక్షన్ హాల్లో ఖమ్మం రూరల్ మండలం, ఏదులాపురం మున్సిపాలిటీ, తిరుమలాయపాలెం మండలాల బ్లాక్ కాంగ్రెస్ నాయకులతో ప్రత్యేక సమావేశం జరిగింది. పార్టీ భవిష్యత్ దిశ, క్రమశిక్షణ, నాయకత్వం అవసరాలపై నాయకులు తమ అభిప్రాయాలు వెల్లడించారు. మధ్యాహ్నం కూసుమంచి మండల కేంద్రంలోని ఎస్.ఆర్. ఫంక్షన్ హాల్లో నేలకొండపల్లి, కూసుమంచి మండలాలకు చెందిన బ్లాక్ కాంగ్రెస్ ముఖ్య నాయకులతో మరో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో ఏఐసీసీ అబ్జర్వర్ మహేంద్ర జినీ, పీసీసీ అబ్జర్వర్లు పాల్గొని నాయకులతో సమీక్ష జరిపారు.అభిప్రాయ సేకరణ అనంతరం పరిశీలకులు మాట్లాడుతూ... డీసీసీ అధ్యక్షుని ఎంపికలో అందరికీ ఆమోదయోగ్యమైన, పార్టీ పట్ల నిబద్ధత కలిగిన, క్రమశిక్షణతో ఉన్న నాయకుడినే ఎంపిక చేస్తామని తెలిపారు. పార్టీ ఐక్యతను కాపాడుతూ, త్యాగం చేసిన, ప్రజలతో మమేకమైన నాయకత్వం అవసరమని స్పష్టం చేశారు. జిల్లా స్థాయి నుంచి గ్రామస్థాయి వరకు కాంగ్రెస్ శక్తిని పునరుద్ధరించేందుకు సమన్వయంగా పని చేయాలని అబ్జర్వర్లు సూచించారు. ఈ సమావేశాల్లో ప్రస్తుత డీసీసీ అధ్యక్షుడు దుర్గాప్రసాద్, మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇన్ చార్జి తుంబూరు దయాకర్ రెడ్డి, మద్దుల పల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ బైరు హరినాధ్ బాబు,రూరల్ మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కళ్లెం వెంకటరెడ్డి, భూక్యా సురేష్ నాయక్, వెంపటి రవి,మహిళ నాయకులు మందపల్లి నాగమణి, తదితరులు పాల్గొన్నారు.



# గ్రామపంచాయతీ కార్మికుల మూడు నెలల పెండింగ్ జీతాలు విడుదల చేయాలి

## ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు నూనె రామస్వామి




చందంపేట అక్టోబర్ 14 జనంసాక్షి గ్రామపంచాయతీ కార్మికుల మూడు నెలల పెండింగ్ జీతాలు విడుదల చేయాలని చందంపేట మండలం ఎంపీడీవో కార్యాలయం ముందు ధర్నా కార్యక్రమం చేయడం జరిగింది ధర్మా లో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు నూనె రామస్వామి పాల్గొని మాట్లాడుతూ గ్రామపంచాయతీ కార్మికులకు జీతాలు రాష్ట్ర ప్రభుత్వం గ్రీన్ ఛానల్ ద్వారా ఇస్తానని చెప్పి ఇప్పటికీ నెల నెల వేయడం లేదని గత మూడు నెలల పెండింగ్ జీతాలు ఇవ్వకపోవడం వల్ల కార్మికులు ఇబ్బందులకు గురవుతున్నారని ఇచ్చే వేతనాలు తక్కువ ఉన్నప్పటికీ నెల నెల ఇవ్వకపోవడం వల్ల వారి కుటుంబాల పరిస్థితి పిల్లల చదువులు స్కూల్ ఫీజులు ఖర్చులకు ఇబ్బందికి గురవుతున్నారని కొన్ని జిపి లలో ఏడు నెలలుగా జీతాలు ఇవ్వడం లేదని గ్రామ పంచాయతీ కార్మికులకు నెలకు 9,500 ఇవ్వాలని ఉన్న కొన్ని జీపీలలో తక్కువ వేతనాలు ఇస్తున్నారని అధికారులు పట్టించుకోవడంలేదని వారికి కనీస వేతనం నెలకు 25000 ఇవ్వాలని ఉద్యోగ భద్రత కల్పించాలని వారికి పిఎఫ్ ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని ప్రభుత్వం నెలనెలా జీతాలు విడుదల చేసి వారిని ఆదుకోవాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు పెండింగ్ జీతాలు విడుదల చేయని పక్షంలో దీపావళి తర్వాత నిరవధిక సమ్మెలోకి వెళ్తామని అని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో ఏఐటియుసి జిల్లా కౌన్సిల్ సభ్యులు అలముని మల్లయ్య గ్రామపంచాయతీ కార్మిక సంఘం మండల అధ్యక్ష కార్యదర్శులు రామావత్ బొజ్జ నాయక్ నల్ల దేవరాజ్ ఎన్ ఇద్దయ్య దేవా చారి రామావత్ లక్ష్మ ముత్తయ్య ఎన్ అంజమ్మ శ్రీను పద్మ లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.



# సిపిఐ(యం) శాఖ సభ్యుడు మృతి

**○నివాళులర్పించిన జంగిలి వెంకటరత్నం**

**అన్నపురెడ్డిపల్లి అక్టోబర్ 14 (జనంసాక్షి)**
మండల పరిధిలోని జానకిపురం గ్రామంలో గల సిపిఐ(యం) పార్టీ శాఖ సభ్యుడు వాడే రాఘవులు(48) అనారోగ్యంతో మృతి చెందిన జరిగింది ఆయనకు సిపిఐ ఎం మండల కార్యదర్శి జంగిలి వెంకటరత్నం నివాళులు అర్పించారు ఆయన మృతి కుటుంబానికి ఎంతో తీవ్రమైన లోటు అని అదేవిధంగా పార్టీ కూడా చాలా నష్టం అని అన్నారు. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో నూనె కోటయ్య కోర్స బాబురావు, వెంకటేశ్వర్లు,కృష్ణయ్య,నాగేశ్వరావు తదితరులు పాల్గొని ఆయనకు నివాళులు అర్పించారు.

# మారుమూల ప్రాంతాలకు బిఎస్ఎన్ఎల్ ఇంటర్నెట్ సేవలు

## ఐటిఎస్ ప్యూటీ డైరెక్టర్ జనరల్ డి భాస్కరరావు





**చంద్రుగొండ,అక్టోబర్ 14(జనంసాక్షి):**
దేశవ్యాప్తంగా బిఎస్ఎన్ఎల్ సేవలను గ్రామీణ ప్రాంతాలకు విస్తరించి ఇంటర్నెట్ సౌకర్యం కల్పిస్తున్నట్లు తెలంగాణ రాష్ట్ర ఇండియన్ టెలికం సర్వీస్ డిప్యూటీ డైరెక్టర్ జనరల్ బిఎస్ఎన్ఎల్ డి భాస్కర్ రావు తెలియజేశారు. మంగళవారం చంద్రుగొండ మండలం మద్దుకూరు గ్రామాన్ని ఆయనతోపాటు డైరెక్టర్ అరవింద్ కుమార్ అడిషనల్ డైరెక్టర్ జనరల్ గ్రామీణ అధికారి జి గణేష్ లు సందర్శించారు. ఈ సందర్భంగా డిప్యూటీ డైరెక్టర్ జనరల్ డి భాస్కరరావు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో సైతం విద్యార్థులతో పాటు గ్రామస్తులు కూడా ఇంటర్నెట్ సౌకర్యాన్ని ఉపయోగించుకొని ప్రపంచవ్యాప్తంగా జరుగుతున్నటువంటి విషయాలను క్షణాల్లో తెలుసుకోవచ్చని తెలిపారు. నేడు భారతీయ టెలికాం సర్వీస్ అయిన బిఎస్ఎన్ఎల్ ద్వారా ప్రతి మారుమూల గ్రామానికి సైతం ఇంటర్నెట్ సౌకర్యం కల్పించే ఉద్దేశంతో ఇప్పటికే దేశవ్యాప్తంగా ఫోర్ జి సేవలను ప్రారంభించడం జరిగిందని తెలిపారు. ఏ ఇతర ప్రైవేట్ నెట్వర్కులకన్నా బిఎస్ఎన్ఎల్ నెట్వర్క్ అతి తక్కువ ధరకే లభిస్తూ దేశవ్యాప్తంగా ఒకరికొకరు అనుసంధానం చేసుకునే విధంగా సమాచారం అందిస్తున్న ఏకైక నెట్వర్క్ అని ఆయన తెలియజేశారు. అనంతరం మద్దుకూరు గ్రామపంచాయతీలో గ్రామపంచాయతీ ప్రాథమిక పాఠశాల వైద్యశాలలను సందర్శించి స్థానిక స్థితిగతులను తెలుసుకున్నారు. ప్రభుత్వ పథకాలను అందరూ వినియోగించుకోవాలని సూచించారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో చంద్రుగొండ మండలం మద్దుకూరు గ్రామపంచాయతీ టేకులపల్లి మండలం పెగలపాడు గ్రామపంచాయతీ అని శెట్టిపల్లి గ్రామపంచాయతీలను ఎంపిక చేసి ఆ గ్రామాలను సందర్శించి ప్రజలకు అవగాహన కల్పించడం జరిగిందన్నారు.తొలుత భద్రాది కొత్తగూడెం జిల్లా బిఎస్ఎన్ఎల్ ఏజీఎం సుభాష్ శివరాంజి సక్రులు వారిని సాదరంగా ఆహ్వానించి శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా డీజీఎం వి రాజశేఖర్ బాబు ఏజీఎం కే శ్రీనివాస్ ఎస్డిఈ సక్రు ఎస్బిఐ బాలాజీ జే టి ఓ సైదులు గ్రామస్తులు పాల్గొన్నారు.

# విలేఖరి శ్రీనివాసచారిని పరామర్శించిన మహిళా కాంగ్రెస్ , పత్రికా విలేఖరులు





**బూర్గంపహాడ్ అక్టోబర్ 14 (జనంసాక్షి)**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, బూర్గంపహాడ్ మండల "జనంసాక్షి" విలేకరి శ్రీనివాస చారి కి ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడిన ఆయనను నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ బి బ్లాక్ మహిళ అధ్యక్షురాలు బర్ల నాగమణి, బూర్గుంపహాడ్ మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సుగుణ లు పరామర్శించారు. వీటితోపాటు పత్రిక విలేకరులు సెనగా మల్లేష్, బర్ల ప్రభాకర్ లు గాయపడిన తోటి విలేకరి వైద్య చికిత్సల అనంతరం ఆసుపత్రి నుంచి ఇంటికి వచ్చిన ఆయన విశ్రాంతి తీసుకుంటున్న విషయం తెలిసి వారి నివాసానికి వెళ్లి పరామర్శించి, యోగ క్షేమాలను అడిగి తెలుసుకున్నారు. గాయాల నుండి త్వరగా కోలుకోవాలని దేవుని ప్రార్థిస్తున్నట్లు చెప్పారు.

## జాతీయ గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు

**టేకులపల్లి, అక్టోబర్ 14(జనంసాక్షి):**
జాతీయ గాలికుంటు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమంలో భాగంగా ప్రాథమిక పశు వైద్య కేంద్రం టేకులపల్లి మండల పరిధిలో నేటి నుండి నెల వరకు(15.10.25 నుండి14.11.25) పశువులకు (ఆవులు, గేదెలకు) ఉచితంగా గాలికుంటు నివారణ టీకాలు వేయడం జరుగుతుందని, రైతులందరూ మీ పశువులకు గాలికుంటు టీకాలు వేయించి వ్యాధి బారిన పడకుండా మీ పశు వులను రక్షించుకోవాలని మండల పశుసంవర్ధక శాఖ వైద్యాధికారి డాక్టర్ మంగ అనిల్ విజ్ఞప్తి చేశారు. బుధవారం 9%ష్ట్ర% మైలు తండ గ్రామంలో ఉదయం ఏడు గంటలకు టీకాలు ప్రారంభించబడతాయని, రైతు సోదరులు వారి యొక్క పశువులను తీసుకువచ్చి టీకాలు వేయించాలని కోరారు.

## బీసీలకు నమ్మకద్రోహం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం



**చంద్రుగొండ, అక్టోబర్ 14( జనంసాక్షి ):**
ఒకపక్క బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అంటూనే మరోపక్క కోర్టుకు వెళ్లి రిజర్వేషన్ ఆపించి బీసీలను కాంగ్రెస్ పార్టీ నమ్మించి ఆశలు పెట్టి ఎన్నికలకు వెళ్దాం అనుకున్నా వారికి రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు బుద్ధి చెప్పడానికి రెడీగా ఉన్నారని బీసీ సంఘం నాయకులు విమర్శించారు. చంద్రుగొండ మండల కేంద్రంలో మంగళవారం బీసీ సంఘం నాయకులు బిఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి స%శీ%గొండి రాఘవులు, జిల్లా బీఆర్ఎస్ పార్టీ నాయకులు భూపతి రమేష్, మండల బీఆర్ఎస్ పార్టీ ఉపాధ్యక్షుడు సత్తి నాగేశ్వరావు లు విమర్శించారు. బీసీ రిజర్వేషన్ పేరిట లబ్ధి పొందాలని చూసిన రాష్ట్ర ప్రభుత్వానికి కోర్టు స్టే ఇవ్వడంతో పంచాయతీ ఎంపీటీసీ జడ్పీటీసీ ఎన్నికలకు బ్రేక్ పడటం తో ఇప్పటికే రైతులకు యూరియా ఇవ్వటంలో ప్రభుత్వ వ్యతిరేకత రావడంతో కాంగ్రెస్ పార్టీకి ఊరట కలిగించిందని కానీ రానున్న ఎన్నికల్లో ప్రజలు రైతులు బిఆర్ఎస్ పార్టీకి పట్టం కట్టేందుకు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. పార్లమెంటులో చట్టం ద్వారానే రిజర్వేషన్లు మార్పులు చేర్పులు జరుగుతాయని తెలిసిన కాంగ్రెస్ బీసీలను ఉద్ధరిస్తున్నట్లు 42% రిజర్వేషన్ పెంచి ఎన్నికలు లబ్ధి పొందాలని చూడటం అత్యాశేనని వారు విమర్శించారు. ఈ కార్యక్రమంలో తిప్పనపల్లి టిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు కళ్లెం వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత మగ్గం వర్క్ శిక్షణను సద్వినియోగం చేసుకోవాలి



సూర్యాపేట(జనంసాక్షి):
జిల్లా కేంద్రంలోని విద్యానగర్ గండూరి జానకమ్మ వాటర్ ప్లాంట్ వద్ద రామానంద తీర్థ సేవా సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మూడో బ్యాచ్ మగ్గం వర్క్ ఉచిత శిక్షణకు మహిళలు పేర్లు నమోదు చేసుకోవాలని మాజీ కౌన్సిలర్ గండూరి పావని కృపాకర్,జిల్లా బిఆర్ఎస్ నాయకులు గండూరి కృపాకర్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్ రెడ్డి ఆదేశాల మేరకు ఈ నెల 20 నుంచి మూడో బ్యాచ్ గా మహిళలకు మగ్గం వర్క్ లో ఉచిత శిక్షణను ప్రారంభించనున్నట్లు తెలిపారు.ఈ ఉచిత శిక్షణ మహిళలు ఆర్థికంగా, సామాజికంగా రాణించేందుకు తోడ్పడుతుందన్నారు.ఆసక్తిగల మహిళలు తమ పేర్లను ఈ నెల 20 వరకు సెల్ నెంబర్ 9948039563లో సంప్రదించి పేరు నమోదు చేసుకుని, ఉచిత శిక్షణను సద్వినియోగ చేసుకోవాలని కోరారు.

**దాడిచేసిన నిందితులను కోర్టులో హాజరు పరిచిన పోలీసులు**

**పాలేరు అక్టోబర్ (14) జనంసాక్షి.**
తిరుమలాయ పాలెం పోలీస్ స్టేషన్ లో నిన్న. జరిగిన పెండ్లి కూతురు.మరియు.హెడ్. కానిస్టేబుల్ పైదాడి. చేసిన అంగొత్ వివేక్. గూగులోత్ నవీన్.రఘునాథపాలెం మండలం. వి వెంకటాయపాలెం గ్రామం. మరియు భుక్య శంకర్ నేలకొండపల్లి మండలం.మంగాపురం.తండా.ఈ ముగ్గురిని కూసుమంచి సి ఐ. సంజయ్.తీర్మలాయపాలెం. ఎస్ ఐ. కూచిపూడి జగదీష్ నిందితు లను కౌన్సిలింగ్ చేసి రిమాండ్ నిమిత్తం కోర్టులో హాజరు పరిచినారు.

# బాలికలు విద్యార్థి దశ నుండే లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకోవాలి

## జూనియర్ సివిల్ జడ్జి కె.భవ్య..

**కోదాడ,( జనం సాక్షి):**
బాలికలు విద్యార్థి దశ నుండే లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకొని ఉన్నత స్థానంలోకి ఎదగాలని కోదాడ జూనియర్ సివిల్ జడ్జి కె. భవ్య పేర్కొన్నారు. మంగళవారం మైనార్టీ గురుకుల పాఠశాల, కళాశాలలో, మండల లీగల్ సర్వీస్ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన న్యాయ విజ్ఞాన సదస్సులో పాల్గొన్నారు.అనంతరం ఆమె మాట్లాడుతూ అక్టోబర్ 11 అంతర్జాతీయ బాలిక దినోత్సవం పురస్కరించుకుని ఈ సదస్సు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. బాలికలు తమ చదువు ద్వారా లక్ష్యాలను చేరుకోవాలని, వాటి సాధనలో వచ్చే అడ్డంకులు అధిగమించి ముందుకు వెళ్లాలని పిలుపునిచ్చారు. బాలికలు విద్యా, ఉద్యోగ,ఉపాధి రంగాలలో ముందుండాలని,బాలికల రక్షణ కోసం అనేక చట్టాలున్నాయని వాటిని రక్షణగా సమాజంలో అసమానత లను అధిగమించాలన్నారు.విద్యా,ఆర్థిక,రాజకీయ రంగాల్లో మహిళలు ఎదగాలంటే నేటి బాలికలే రేపటి మహిళలు కాబట్టి తమ హక్కుల కోసం ప్రశ్నించాలని కోరారు. సమాజంలో సగభాగం అయిన మహిళలు అవకాశాలలో కూడా సగం అందుకోవడానికి సంసిద్ధులు కావాలని పిలుపునిచ్చారు,సెకండ్ క్లాస్ క్లాస్ మేజిస్ట్రేట్ సిహెచ్ సత్యనారాయణ మాట్లాడుతూ సతీసహగమన కాలం నుండి




నేటివరకు మహిళలు అభివృద్ధి సాధించడంలో అనేక పోరాటాలు చేశారని వాటి ఫలితాలు నేడు మీ ముందు ఉన్నాయని వాటిని ఉపయోగించుకుని చదువు, ఉద్యోగం, సమాన అవకాశాలను అందిపుచ్చుకోవాలని కోరారు. ఉయ్యాల నర్సయ్య అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో కళాశాల ప్రిన్సిపాల్ మాధురి, న్యాయవాదులు గట్ల నర్సింహారావు, వై. వెంకటేశ్వరరావు,నాళం రాజన్న,హుస్సేన్, ఎం. వెంకటేశ్వర్లు,మండల లీగల్ సర్వీస్ కమిటీ సభ్యులు మౌనిక, రాజేశ్వరి, పారాలీగల్ వాలంటీర్లు,ఉపాద్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# చేనేత జాతి చైతన్యం కోసం సమాయత్తం

**○సంక్రాంతికి తెలంగాణ చేనేత కళాకారుల మేళా**

**○రాష్ట్ర చేనేత ఐక్య వేదిక అధ్యక్షులు రాపోలు వీరమోహన్**

**రామన్నపేట,అక్టోబర్ 14 (జనంసాక్షి):**
చేనేత జాతి చైతన్యం కోసం సమాయత్తం అవ్వాలని దాని కోసం అన్ని జిల్లాలు పర్యటించి అందరిని ఆహ్వానించే ప్రయత్నం చేస్తానని తెలంగాణ రాష్ట్ర చేనేత ఐక్య వేదిక అధ్యక్షులు రాపోలు వీర మోహన్ మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. తెలంగాణ చేనేత ఐక్య వేదిక రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో హైదరాబాద్ లో సంక్రాంతి తర్వాత తెలంగాణ చేనేత కళాకారుల మేళా నిర్వహిస్తామని ప్రాచీన కళ చేనేత పరిశ్రమ కార్మికుల సంక్షేమం కోసం రాష్ట్రం లో ఉన్న చేనేత కళాకారులను, పద్మశాలి నాయకులు, కవులు, కళాకారులు, రాజకీయ నాయకులు వివిధ హొదాలలో ప్రభుత్వంలో ఉన్నతాధికారులను ఒకే వేదిక మీద తెచ్చి చేనేత భవిష్యత్తు గూర్చి పెద్దఎత్తున మేళా నిర్వహిస్తామని ఆయన వెల్లడించారు. చేనేతకు హితోదిక సహాయ సహకారాలు అందించే వివిధ సామాజిక స్పృహ ఉన్న నేతలను కూడా




ఆహ్వానిస్తామని తెలియజేశారు. రాష్ట్రంలో ఉన్న అన్ని పార్టీల చేనేత విభాగాల పెద్దలు చేనేత కార్మిక సంఘాలు అందరిని కలుపుకుని పెద్ద ఎత్తున సభ నిర్వహణ జరుగుతుందని ఆయన వెల్లడించారు.

# రాంరెడ్డి దామోదర్ రెడ్డి కుటుంబాన్ని పరామర్శించిన ఏఐసీసీ పరిశీలకులు శరత్ రౌతు

తుంగతుర్తి అక్టోబర్ 14 (జనం సాక్షి)
దామోదర్ రెడ్డి కుటుంబాన్ని ఏఐసీసీ పరిశీలకులు సూర్యాపేట జిల్లా ఇన్చార్జి శరత్ రౌతు మంగళవారం వారి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు, ఈ మేరకు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు వారి కుమారుడైన ఏఐసీసీ సభ్యులు రామ్ రెడ్డి సర్వోత్తమ్ రెడ్డి నీ పరామర్శించి ధైర్యం చెప్పారు ఈ కార్యక్రమంలో రైతు సంక్షేమ కమిషన్ సభ్యులు సూర్యాపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చెవిటి వెంకన్న యాదవ్, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు తిరుమల ప్రగడ అనురాధ కిషన్ రావు, మాచర్ల అనిల్ తదితరులు పాల్గొన్నారు.



# పొగాకుకు వ్యతిరేకంగా ఉద్యమిద్దాం...! పొగాకు రహిత సమాజాన్ని నిర్మిద్దాం..!!

## పొగాకు వినియోగం వల్ల కలిగే హానికరమైన ప్రభావాలపై ఎం కే ఆర్ డిగ్రీ కళాశాలలో అవగాహన కార్యక్రమం.




**దేవరకొండ, అక్టోబర్ 14(జనం సాక్షి)**
పొగాకు రహిత తరాన్ని సృష్టించడంలో యువత సహకారం ముఖ్యమని, యువతరం దేశ భవిష్యత్తు అని,పొగాకు రహిత దేశాన్ని సృష్టించడానికి ప్రతి ఒక్కరూ కట్టుబడి ఉండాలని ఎం కే ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ రామవత్ రవి తెలిపారు. మంగళవారం స్థానిక మునగాల కొండలరావు ప్రభుత్వ డిగ్రీ కళాశాల(ఏ)లో ఎకనామిక్స్, కామర్స్ డిపార్ట్మెంట్స్ ఆధ్వర్యంలో టొబాకో ఫ్రీ యూత్ అనే కార్యక్రమాన్ని హెల్త్ డిపార్ట్మెంట్ సహకారంతో నిర్వహించారు.ఈ కార్యక్రమం ద్వారా ఆరోగ్యానికి టొబాకో వలన కలిగే నష్టాలు, అలాగే గుండెపోటుకు గురైన వారికి సిపిఆర్ ఎలా చేయాలో విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ విజయ, సూపర్వైజర్ సఫియా, హెల్త్ అసిస్టెంట్ వినోద్ కుమార్, లింగయ్య, ఇర్ఫాత్, ఆశ వర్కర్ సుమలత వైస్ ప్రిన్సిపాల్ జి. కోటయ్య, అకాడమిక్ కోఆర్డినేటర్ సి. లింగమయ్య, కొండల్ ,హనుమ తదితర అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.



# అకాల వర్షాలతో నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

**చౌటుప్పల్ అక్టోబర్ 14 (జనం సాక్షి )**
అకాల వర్షాలతో నష్టపోయిన రైతులను రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని బీజేపీ నాయకుడు తంగెళ్ల వెంకటేష్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండలం పరిధిలోని మందోల్లగూడెం గ్రామంలో అకాల వర్షాలకు దెబ్బతిన్న పంట పొలాలను మంగళవారం బీజేపీ నాయకులు పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నష్టపోయిన ప్రతి రైతుకు ఎకరానికి రూ. 20,000 చొప్పున నష్టపరిహారం చెల్లించాలని ఆయన కోరారు. నష్టపోయిన రైతులను ఆదుకోవడంలో ప్రభుత్వం నిర్లక్ష్యం వహించవద్దని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ బూత్ అధ్యక్షుడు నెట్టు అంజయ్య, నాయకులు పరకాల జగదీష్ గౌడ్, యాట సత్తయ్య, పగిళ్ల అంజిరెడ్డి, రైతులు కాటం యాదయ్య, కాటం గోరయ్య, గంగాదేవి నరసింహ, కాటం స్వామి, మంద చంద్రశేఖర్, కొండ బుచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

**కాంగ్రెస్ బాకీ తెలపండి.. బిఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో రాష్ట్ర నాయకులు పాశం గోపాల్ రెడ్డి**

**గుర్రంపోడు: అక్టోబర్ 14 (జనంసాక్షి)**
గుర్రంపూడు మండలంలో మంగళవారం రోజున స్థానిక ఎన్నికల సన్నాహక బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు నాగలవంచ తిరుపతిరావు ఆధ్వర్యం లో ముందస్తు సమావేశం ఏర్పాటు చేశారు. ముఖ్యఅతిథిగా రాష్ట్ర బిఆర్ఎస్ నాయకులు పాశం గోపాల్ రెడ్డి హాజరయ్యారు.కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని, బాకీ ఉన్న విషయాన్ని తెలపాలని బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు పాశం గోపాల్ రెడ్డి పార్టీ కార్యకర్తలకు సూచించారు. ఆరు గ్యారెంటీలను పూర్తిగా అమలు చేయక.. ఎన్నికల వేళ ఇందిరమ్మ ఇండ్లు, రేషన్‌కార్డుల పేరిట కాంగ్రెస్ పార్టీ ప్రజలను మభ్యపెడుతుందని ఆరోపించారు. పార్టీ అధిష్టానం సూచన మేరకు ఎంపికైన అభ్యర్థులకు మద్దతు ఇవ్వాలని, ఎన్నికల్లో కష్టపడ్డ వారికి గుర్తింపు ఉంటుందని,ఎన్నికల వేళ విభేదాలు వీడి, ఐక్యంగా ఉండి పార్టీ బలో పేతానికి కృషి చేయాలని పార్టీ కార్యకర్తలను కోరారు. బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు నాగులవంచ తిరుపతిరావు మాట్లాడుతూ రాబోయే స్థానిక ఎన్నికల్లో సత్తా చాటాలని మేనిఫెస్టో అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని, ఓట్ల కోసం వచ్చే కాంగ్రెస్ నాయకులను హామీల అమలుపై నిలదీయాలని, అన్నారు. ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు మాజీ ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



# ఎన్ఓసీ ట్రేడ్ లైసెన్స్ తప్పనిసరిగా తీసుకోవాలి

## మున్సిపల్ కమిషనర్ సిహెచ్.హన్మంత రెడ్డి

**సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):**
దీపావళి పండుగ సందర్భంగా సూర్యాపేట పట్టణంలో టపాసులు అమ్మే వారు విధిగా మున్సిపాలిటీ నుండి విధిగా నో ఆబ్జెక్షన్ సర్టిఫికెట్, ట్రేడ్ లైసెన్స్ తీసుకోవాలని మున్సిపల్ కమీషనర్ సిహెచ్.హన్మంత రెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.దుకాణాలను ఏర్పాటు చేసుకునే వారు దరఖాస్తుతో పాటు యజమాని ఆధార్ కార్డును సమర్పించాలని అన్నారు.ఎన్ఓసీ, ట్రేడ్ లైసెన్స్ తీసుకొని యెడల మున్సిపల్ యాక్ట్-2019 అండ్ ట్రేడ్ లైసెన్స్ రూల్స్ ప్రకారం తగు చర్యలు తీసుకోబడునని తెలిపారు.

# హాలియా ప్రజల ఆర్థిక భద్రత కోసం పీ ఎంఎస్ బీవై పథకం

**❑ కేవలం రూ20తో 2 లక్షల భీమా రక్షణ.. ❑ హాలియా మున్సిపల్ కమిషనర్ శ్రీ ఎం. రామదుర్గా రెడ్డి..**

**హాలియా, అక్టోబర్ 14 జనంసాక్షి :** హాలియా పురపాలక పరిధిలోని ప్రజల ఆర్థిక భద్రత కోసం కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రధాన మంత్రి సురక్ష బీమా యోజన (Pradhan Mantri Suraksha Bima Yojana - PMSBY) పథకం గురించి ప్రజలకు అవగాహన కల్పించేందుకు హాలియా మున్సిపల్ కమిషనర్ ఎం. రామదుర్గా రెడ్డి పిలుపునిచ్చారు. స్థానికంగా మంగళవారం ఆయన మాట్లాడుతూ డెలివరీ బాయ్స్, కొరియర్ సిబ్బంది, మోటార్‌సైకిల్ ద్వారా సేవలందించే వృత్తుల్లో ఉన్నవారు ప్రమాదాలకు ఎక్కువగా గురయ్యే అవకాశం ఉన్నందున, ఈ పథకం వారికి ఎంతో ప్రయోజనకరమని ఆయన పేర్కొన్నారు. కేవలం రూ.20 వార్షిక ప్రీమియంతో, ప్రమాదవశాత్తు మరణం లేదా అంగవైకల్యం సంభవించినప్పుడు కుటుంబానికి ఆర్థిక రక్షణ లభిస్తుందని తెలిపారు. ప్రమాదవశాత్తు మరణం లేదా పూర్తిస్థాయి అంగవైకల్యానికి రూ.2 లక్షలు, పాక్షిక అంగవైకల్యానికి రూ.1 లక్ష భీమా రక్షణ లభిస్తుందని, ఈ భీమా ప్రీమియం సంవత్స రానికి కేవలం రూ.20 మాత్రమే కాగా, ఇది బ్యాంకు ఖాతా నుండి ఆటోమేటిక్‌గా డెబిట్ అవుతుందని తెలిపారు. ఈ పథకానికి 18 నుండి 70 సంవత్సరాల వయస్సు ఉన్నవారు అర్హులని, భీమా రక్షణ ప్రతి సంవత్సరం జూన్ 1 నుండి మే 31 వరకు అమల్లో ఉంటుంది. బ్యాంకు ఖాతా మూసివేయబడినప్పుడు లేదా ఖాతా లో నిధులు లేని సందర్భంలో పథకం రద్దు అవుతుందని తెలిపారు. దేశవ్యాప్తంగా ఇప్పటివరకు 29 కోట్లకు పైగా ప్రజలు ఈ పథకంలో చేరారని



కమిషనర్ తెలిపారు. హాలియా పురపాలక పరిధిలోని పౌరులు తమ సమీప బ్యాంకు శాఖల ద్వారా లేదా ఆన్‌లైన్ బ్యాంకింగ్ ద్వారా పీ ఎం ఎస్ బీ వై పథకంలో తప్పనిసరిగా చేరి ప్రభుత్వ భీమా సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.



## క్రీడల్లో కోదాడ ప్రాంతానికి గుర్తింపు తేవాలి

**కోదాడ,( జనంసాక్షి):** క్రీడల్లో రాణించి కోదాడ ప్రాంతానికి గుర్తింపు తేవాలని ఎల్డర్స్ రిక్రియేషన్ సొసైటీ అధ్యక్షులు డాక్టర్ ఏటుకూరి రామారావు, జాస్తి సుబ్బారావు అన్నారు.మంగళవారం కోదాడ పట్టణంలో ఎల్డర్స్ రిక్రియేషన్ సొసైటీ ఇండోర్ స్టేడియంలో షటిల్ బ్యాడ్మింటన్ క్రీడాకారుల కొరకు ఆధునిక టెక్నాలజీతో సొసైటీ నిధులు మూడున్నర లక్షల రూపాయలతో ఏర్పాటు చేసిన సెంట్రల్ లైటింగ్ సిస్టమ్ ను వారు ప్రారంభించి మాట్లాడారు. రెండు తెలుగు రాష్ట్రాల్లో ఎక్కడా లేనివిధంగా కోదాడలో తాము దాతల సహకారంతో ఇండోర్ స్టేడియం నిర్మాణం చేసేందుకు ఎంతగానో కృషి చేశామని క్రీడాకారులు ఇట్టి స్టేడియంలో శిక్షణ పొంది క్రీడల్లో జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించి కోదాడ ప్రాంతానికి మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు ఆవుల రామారావు, రామినేని శ్రీనివాసరావు, కోశాధికారి తోట రంగారావు, బీసీ మెంబర్స్ సురేష్ రెడ్డి, శ్రీధర్ క్రీడాకారులు పాల్గొన్నారు.



## తెలంగాణ జాగృతి వ్యవస్థాపక అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ఆధ్వర్యంలో యాదాద్రి భువనగిరి జిల్లా యువజన విభాగం అధ్యక్షునిగా ఆకుల నరేష్

**భువనగిరి, అక్టోబర్ 14 (జనంసాక్షి)** తెలంగాణ జాగృతి వ్యవస్థాపక అధ్యక్షురాలు  కల్వకుంట్ల కవిత నివాసంలోయాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు చందుపట్లసుజీత్ రావు ఆధ్వర్యంలో. యువజన విభాగము రాష్ట్ర అధ్యక్షులు కంచర్ల శివారెడ్డి అధ్యక్షతన యాదాద్రి భువనగిరి జిల్లా యువజన విభాగం అధ్యక్షునిగా ఆకుల నరేష్ నియమించడం జరిగినది. ఈ సందర్భంగా ప్రతి ఒక్కరూ జాగృతిలో మునుముందు కార్యక్రమాలు చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో చందుపట్ల సుజిత్ రావ్, మంచాల సంతోష్, మచ్చ చక్రవర్తి,. మహావీర్ పాండే, మండువా వినయ్, ప్రమోద్ యాదవ్, గణేష్, సంపంగి సురేష్ ,మల్లేష్ ,రాము, మండువ మహేష్.,జెర్రిపోతుల సాయి ,దిండిగల్ల సాయి ,భయ్యా సాయి, పుట్ట పవన్ కుమార్, బింగి శ్రీకాంత్, నవీన్ రెడ్డి,ఎండి ఆసిఫ్, ఎండి అఫ్రోజ్,వల్లపు విజయ్,తదితరులు పాల్గొన్నారు.




## సిపిఆర్ పై విద్యార్థులకు అవగాహన

**కొండమల్లేపల్లి, అక్టోబర్ 14 (జనంసాక్షి):** గుండెపోటు వచ్చిన వ్యక్తిని ఎలా రక్షించాలి అంబులెన్స్ చేరేలోపు ఎటు వంటి జాగ్రత్తలు తీసుకొని ప్రాణాలను రక్షించాలి ఎమర్జెన్సీ సమయంలో ఏయే ట్యాబ్లెట్ ఇవ్వాలి ఊపిరి ఎలా అందించాలి తదితర విషయాలపై మంగళవారం మెడికల్ ఆఫీసర్ ఉషారాణి, మండల విద్యాధికారి నాగేశ్వరరావుల ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ విద్యార్థినీ విద్యార్థులకు కార్డియోపల్మోనరీ రిససిటేషన్ యొక్క ప్రదర్శన వాటి ప్రాముఖ్యత సరైన పద్ధతులను సిపిఆర్ పై డాక్టర్ అబ్దుల్ జబ్బార్ అవగాహన కల్పించారు. గుండెపోటు లేదా ఇతర అత్యవసర పరిస్థితుల్లో ప్రాణాలను కాపాడటానికి సిపిఆర్ ఎంత ముఖ్యమో విద్యార్థులకు అయన వివరించారు. ఈ కార్యక్రమంలో జడ్పిహెచ్ఎస్ ఉపాధ్యాయులు, హెల్త్ సూపర్వైజర్ రాణి, ఎంఎల్ హెచ్ పి లు సువర్ణ, శిరీష, అనూష, శ్వేత, హెల్త్ అసిస్టెంట్ రవి విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## పత్తి రైతులకు కాపస్ కిసాన్ యాప్ గురించి అవగాహన కార్యక్రమం





**చింతలపాలెం (జనంసాక్షి)** సూర్యాపేట జిల్లా,చింతలపాలెం మండలంలోని కిష్టాపురం,చింత్రియాల, నక్కగూడెం గ్రామాల రైతులకు ఇటీవల కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన కాపస్ కిసాన్ యాప్ గురించి అవగాహన కల్పించడం జరిగింది.ఈ యాప్ ద్వారా రైతులు తమ భూమిలో పండించిన పత్తి పంటని సీసీఐ లో అమ్ముకోవాలంటే ముందుగా స్లాట్ బుక్ కచ్చితంగా చేసుకోవాల్సి ఉంటుంది.ఈ యాప్ ద్వారా రైతులు తమ మొబైల్లోనే స్లాట్ బుక్ చేసుకోవాలి కవులు రైతులు తమ వివరాలను రిజిస్ట్రేషన్ చేసుకున్న తరువాత మాత్రమే సీసీఐ లో పత్తి అమ్ముకోవటానికి వీలుంటుంది పత్తిని అమ్మేటప్పుడు పాటించవలసిన పారామీటర్స్ గురించి తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి %ూ%.భవన్ మరియు ఆయా గ్రామాల రైతులు పాల్గొనటం జరిగింది.

## ఈనెల 18న జరిగే బీసీ బందును విజయవంతం చేయండి

**బీసీ సేన జాతీయ కార్యదర్శి డాక్టర్ నరాల రుక్కారావు**



**మునగాల, అక్టోబర్ 14(జనంసాక్షి):** బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు బీసీ జేఏసీ చైర్మన్ ఆర్ కృష్ణయ్య పిలుపుమేరకు స్థానిక సంస్థలలో విద్యా ఉద్యోగ ఆర్థిక రాజకీయ రంగాలలో 42 శాతం రిజర్వేషన్ కల్పించాలనే ఉద్దేశంతో నిర్వహించ తలపెట్టిన బందును విజయవంతం చేయాలని బీసీ సేన జాతీయ కార్యదర్శి డాక్టర్ నరాల రుక్కారావు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా బరాఖత్ గూడెంలో మంగళవారం ఏర్పాటుచేసిన బీసీ సంఘ సమావేశంలో ఆయన మాట్లాడుతూ, జనాభాలో 50% పైగా ఉన్న బీసీలకు చట్టసభల్లో విద్యా ఉద్యోగ ఆర్థిక రాజకీయ రంగాలలో రిజర్వేషన్లు కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అన్ని పార్టీలు కూడా బీసీలను బలపరిచి రాజ్యాధికారం దిశగా నడిపించాలని ఆయన పిలుపునిచ్చారు. దీనిలో భాగంగా ఈనెల 18న తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా విద్యాసంస్థలు, వ్యాపార సంస్థలు వాణిజ్య సంస్థలను తదితర రంగాలను బందు చేస్తున్నట్లు ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బడేటి సత్యం, మాచర్ల కోటయ్య, బుర్రి హరిబాబు, అక్కెనపల్లి ఉపేందర్, సతీష్, నరేష్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# టెక్స్ టైల్ పార్కును సందర్శించిన అధికారులు

**చౌటుప్పల్ అక్టోబర్ 14(జనంసాక్షి)** మండలంలోని దండు మల్కాపురం లోని టెక్స్ టైల్ పార్కును చేనేత జౌళి శాఖ జాయింట్ డైరెక్టర్ ఎన్వి రావు మంగళవారం సందర్శిం చారు. ఈ పార్కులో ఉత్పత్తి చేసిన వస్తువులను అమ్మకానికి ఏర్పాటుచేసిన ప్రదర్శనశాలను ఆయన పరిశీలించారు. ప్రఖ్యాత చిత్రకారిణి రిజిమ కళాఖండాలను తిలకించి ప్రశంసించారు. కళాకారుడు శ్రవణ్ వెదురుతో తయారుచేసిన ఉత్పత్తులను పరిశీలించారు. ప్రాచీన బాతిక్, బ్లాక్, స్క్రీన్, టై అండ్ డై పద్ధతులను నవీకరించి ప్రముఖ అష్ట కళాకారుడు కే. కృష్ణమూర్తి తయారుచేసిన వస్త్రాలను పరిశీలించి అభినందించారు. ఈ పార్కులోని మరమగాలపై దేవాలయాలకు సరఫరా చేయడానికి కండువాలను టీజీఎస్కో ద్వారా తయారు చేయిస్తున్నట్టు తెలిపారు. మరమగాలపై నేస్తున్న కండువాలను పరిశీలించారు. టెక్స్టైల్ పార్కులో సౌకర్యాలు కల్పించాలని, నిర్వహణ బాధ్యతలను టీజీ ఐఐసికి అప్పగించాలని ఐలా సర్వీస్ కమిటీ అధ్యక్షుడు ఎం కే డి ప్రసాద్ వినతి పత్రం అందజేశారు. మాజీ ఎమ్మెల్సీ చెరుపల్లి సీతారాములు, ఐ ఐ హెచ్ టి సహాయ ప్రిన్సిపల్ కుమార్, సలహాదారు కోప్రసాచారి, చేనేత జౌళి శాఖ ఏడి శ్రీనివాసరావు, అభివృద్ధి అధికారి బాల మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



